# కీర్తన 99

యెహోవా రాజ్యము చేయుచున్నాడు జనముల వణకనుఆయన కెరూబులమీద ఆసీనుడైయున్నాడు భూమి కదలును.

2 సీయోనులో యెహోవా మహోన్నతుడు, జనములన్నిటిపైన ఆయన హెచ్చియున్నాడు

3 భయంకరమైన నీ గొప్ప నామమును వారు స్తుతించెదరు. యెహోవా పరిశుద్ధుడు

4 యథార్థతనుబట్టి నీవు న్యాయమును ప్రేమించు రాజు స్థిరపరచియున్నావు
యాకోబు సంతతిమధ్య నీవు నీతి న్యాయములను జరిగించియున్నావు

5 మన దేవుడైన యెహోవాను ఘనపరచుడి. ఆయన పాదపీఠము ఎదుట సాగిలపడుడి
ఆయన పరిశుద్ధుడు

6 ఆయన యాజకులలో మోషే అహరోనులుండిరి. ఆయన నామమునుబట్టి ప్రార్థన చేయువారిలో
సమూయేలు ఉండెనును. వారు యెహోవాకు మొఱ్ఱపెట్టగా, ఆయన వారికుత్తరమిచ్చెను.

7 మేఘస్తంభములోనుండి ఆయన వారితో మాటలాడెను. వారు ఆయన శాసనముల ననుసరించిరి
ఆయన తమకిచ్చిన కట్టడను వారనుసరించిరి

8 యెహోవా మా దేవా, నీవు వారికుత్తరమిచ్చితివి. వారిక్రియలను బట్టి ప్రతికారము చేయుచునే
వారి విషయములో నీవు పాపము పరిహరించు దేవుడవైతివి.

9 మన దేవుడైన యెహోవా పరిశుద్ధుడు. మన దేవుడైన యెహోవాను ఘనపరచుడి
ఆయన పరిశుద్ధ పర్వతము ఎదుట సాగిలపడుడి.

# Psalm 99

1The LORD reigneth; let the people tremble: he sitteth between the cherubims; let the
earth be moved. 2The LORD is great in Zion; and he is high above all the people. 3Let
them praise thy great and terrible name; for it is holy. 4The king’s strength also loveth
judgment; thou dost establish equity, thou executest judgment and righteousness in Jacob.
5Exalt ye the LORD our God, and worship at his footstool; for he is holy. 6Moses and
Aaron among his priests, and Samuel among them that call upon his name; they called
upon the LORD, and he answered them. 7He spake unto them in the cloudy pillar: they
kept his testimonies, and the ordinance that he gave them. 8Thou answeredst them, O
LORD our God: thou wast a God that forgavest them, though thou tookest vengeance of
their inventions. 9Exalt the LORD our God, and worship at his holy hill; for the LORD our
God is holy.